# ప్రజలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్**



వంతడుపులలో ఎమ్మెల్యే రసమయిని సన్మానిస్తున్న మహిళలు

ఇల్లంతకుంట, అక్టోబర్ 8 : బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు నిరంతరం అండగా ఉంటుందని, ప్రజలు కూడా బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ కోరారు. కాంగ్రెస్ పార్టీ గతంలో 50 ఏండ్లు పాలించినా చేయలేని అభివృద్ధి బీఆర్ఎస్ కేవలం పదేండ్లలో చేసి చూపించిందని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని వంతడుపుల గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి రాగా గ్రామస్తులు బతుకమ్మలు, బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. నూతన గ్రామ పంచాయితీ భవనం, గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధపు పథకాలను ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ద్వారానే అన్ని రంగాల్లో ప్రజలు అభివృద్ధి చెందుతున్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండ్ర చందన్, సర్పంచ్ కట్ట వెంకట్‌రెడ్డి, నాయకులు అన్నాడి నవీన్‌రెడ్డి, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొసీడింగ్ కాపీ అందజేసిన ఎమ్మెల్యే సుంకె



ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

బోయినపల్లి, అక్టోబర్ 8: మండల కేంద్రంలోని మినీ స్టేడియంకు వెళ్లే దారిలో కల్వర్టు నిర్మాణం, మొరం పోయించుటకుగాను రూ.4 లక్షల నిధుల మంజూరయ్యాయి. కగా ఈ నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్‌కు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## 10న రాజన్న గుడి చెరువుపై మెగా డ్రోన్‌షో

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): నాడు ఎట్లుండే తెలంగాణ నేడు ఎట్లయ్యింది. సీఎం కేసీఆర్ సారథ్యం, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ చొరవతో రాజన్న సిరిసిల్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలు వీక్షించేలా పర్యాటక శాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఈ నెల 10న వేములవాడలో మెగా డ్రోన్ షో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిర్వహించే అద్భుత ఘట్టానికి రాజన్న గుడి చెరువు వేదిక కానున్నది. 450 డ్రోన్లతో మంగళవారం సాయంత్రం 7.30 గంటలకు వంద మీటర్ల ఎత్తులో డ్రోన్ల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలంతా వీక్షించే అవకాశం కల్పిస్తున్నది.

## హైదరాబాద్‌కు తరలిన మున్నూరుకాపులు



సిరిసిల్ల ఏఎంసీ వైస్ చైర్మన్ బండారి శ్యాంను అభినందిస్తున్న రాష్ట్ర మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు కొండ దేవయ్య, నేతలు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 8: హైదరాబాద్‌లో నిర్వహించిన 33 జిల్లాల మున్నూరు కాపు సంఘ అధ్యక్ష, ముఖ్య కార్యకర్తల సమావేశానికి సిరిసిల్లలోని మున్నూరుకాపు సంఘ నేతలు తరలివెళ్లారు. మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యను సిరిసిల్ల నేతలు కలిశారు. ఈసందర్భంగా సిరిసిల్ల ఏఎంసీ వైస్ చైర్మన్‌గా నియామకమైన బండారి శ్యాం, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వొజ్జల అగ్గిరాములు కలిశారు. ఈ సందర్భంగా బండారి శ్యాంను కొండ దేవయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ సన్మానించి, అభినందించారు. వీరి వెంట మున్నూరుకాపు సంఘ నేతలు ఉన్నారు.

## పాడి పశువుల వ్యాధులపై అవగాహన

కోనరావుపేట, అక్టోబర్ 8: పల్లిమక్త గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించగా జిల్లెల వ్యవసాయ కళాశాల విద్యార్థులకు పశువైద్యులు శ్రీధర్ అవగాహన కల్పించారు. పాడి పశువుల పెంపకంతో పాటు పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, దూడలకు నట్టల నివారణ మందుల గురించి వివరించారు. ఇక్కడ విద్యార్థులు జాహ్నవి, జెరూషపెర్సిస్, లిఖితానాయక్, పవిత్ర తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఉర్సు ఉత్సవం...

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 8: మండల కేంద్రంలో ఉర్సు ఉత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ముస్లింలు మండల కేంద్రంలో ర్యాలీతీసి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ఒకరి ఆత్మహత్య

ముస్తాబాద్, అక్టోబర్ 8: మొర్రాపూర్‌కు చెందిన భూక్యా భీమానాయక్ (60) ఆదివారం వ్యవసాయ భూమి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. భీమానాయక్ కొద్దిరోజులుగా మానసికంగా ఆరోగ్యం బాగాలేక పిచ్చిగా ప్రవర్తిస్తుండగా కుటుంబసభ్యులు వైద్యం చేయించినా నయం కాలేదు. ఈ క్రమంలోనే వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం సిరిసిల్లకు తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతుడి కొడుకు భూక్యా జగన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఆడబిడ్డలకు కేసీఆర్ సర్కారు సారె





సిరిసిల్ల రూరల్: నర్సింహుపల్లెలో బతుకమ్మ చీరెలను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు,నేతలు, సిరిసిల్ల పట్టణం12 వ వార్డులో చీరెలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ రాజిరెడ్డి,నేతలు

- ఊరూరా బతుకమ్మ చీరెల పంపిణీ
- మురిసిపోతున్న మహిళలు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 8: తంగళ్లపల్లి మండలం నర్సింహులపల్లెలో మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ సరిదెన ఆనందరావు, ఎంపీటీసీ బైరినేని రాము అందజేశారు. తరువాత గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శేఖర్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు మంద కనకరాజుగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ పెంజర్ల మల్లయ్య ఉన్నారు.

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 1, 12వ వార్డు పరిధిలోని చంద్రంపేట, రగుడులో కౌన్సిలర్లు పోచవేణి సత్య, పాతూరి రాజిరెడ్డి బతుకమ్మ చీరెలు అందజేశారు. కార్యక్రమంలో బూర తిరుపతి, వీరగోని శ్రీనివాస్‌గౌడ్, పోచవేణి ఎల్లయ్యయాదవ్, అబ్బగోని శ్రీనివాస్‌గౌడ్, నర్మేట ప్రభుదాస్, కోలపురం నర్సయ్య, బీసవేని మల్లేశం, పాతూరి తిరుపతిరెడ్డి, అనవేని పరశురాములు, తేళ్ల శ్రీనివాస్, ఆర్పీలు రజిత, గౌతమి, శ్రీలత, మహిళలు ఉన్నారు.

### గంభీరావుపేటలో..

గంభీరావుపేట, అక్టోబర్ 8: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మహిళలకు ప్రభుత్వం మంజూరు చేసిన బతుకమ్మ చీరెలను ఆదివారం ప్రజాప్రతినిధులు, నేతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు తేజావత్ రజిత, కటకం శ్రీధర్ తదితరులు ఉన్నారు.

### బోయినపల్లిలో..

బోయినపల్లి, అక్టోబర్ 8:మండలంలోని అన్ని గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరెలను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. మల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ ఇల్లెందుల శంకర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### వేములవాడ మండలంలో..


వేములవాడ రూరల్, అక్టోబర్ 8 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. వేములవాడ మండలం గుర్రవానిపల్లిలో సర్పంచ్ లక్ష్మారెడ్డి మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. నేతలు పాల్గొన్నారు.



గంభీరావుపేట: ముచ్చర్లలో మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రజిత



వేములవాడ రూరల్: గుర్రవానిపల్లిలో చీరెలు అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మారెడ్డి



బోయినపల్లి: మల్లాపూర్‌లో చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శంకర్

## బీసీ స్టడీ సర్కిల్‌లో ఆన్‌లైన్ కోచింగ్

**13 వరకు దరఖాస్తుల స్వీకరణ**

సిరిసిల్ల, అక్టోబర్ 8: మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన బీసీ స్టడీ సర్కిల్‌లో నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు నిష్ణాతులతో కోచింగ్ ఇస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన ఆరుగురు అభ్యర్థులు పోలీస్ ఉద్యోగాలు సాధించి స్టడీ సర్కిల్ ఉద్దేశాన్ని నెరవేర్చారు.

**డీఎస్సీ అభ్యర్థులకు ఆన్‌లైన్ తరగతులు**

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ స్టడీ సర్కిల్‌లో డీఎస్సీ కోసం ఆన్‌లైన్ కోచింగ్ ఇవ్వనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్స్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిరిసిల్ల బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 13లోగా రాజన్న బీసీ స్టడీ సర్కిల్‌లో నేరుగా తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. పది, ఇంటర్, డిగ్రీ, బీఈడీ లేదా టీటీసీ, కులం, ఆదాయం, ఆధార్, టెట్ తదితర ధ్రువీకరణ పత్రాలతోతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో బీసీ స్టడీ సర్కిల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 08723-223004, 9381888743 నంబర్లలో కార్యాలయ పనిదినాల్లో సంప్రందించాలని కోరారు.